క్లుప్తంగా

క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్

మిర్యాలగూడ : విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే భవిష్యత్ ఉంటుందని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం పట్టణానికి చెందిన వనమాల శశాంక్ ఇటీవల గోవాలో నిర్వహించిన అండర్–15 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో ఆలిండియా విజేతగా నిలిచాడు. ప్రతిభ కనబరిచిన శశాంక్‌కు క్లియో స్పోర్ట్స్ ఏరినా వారు రూ.50వేల నగదు ప్రోత్సాహకాన్ని ఎమ్మెల్యే అందజేశారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

పెద్దవూర: మండలంలోని పొట్టిచెల్మ 33/11 సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కేవీ పర్వేదుల ఫీడర్ కింద చెట్లకొమ్మలు తొలగించేందుకు శనివారం విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్న ట్రాన్స్‌కో ఏఈ బి. దానయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పర్వేదుల ఫీడర్ పరిధిలోని ఏనేమీదితండా, తుమ్మచెట్టు, పాల్తీతండా, తంగెళ్లతండా, మర్రిపురి, రామన్నగూడెం, రామన్నగూడెంతండా, నీమానాయక్‌తండా, పొట్టివానితండా తదితర గ్రామాలకు ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. విద్యుత్ గృహ, వాణిజ్య వినియోగదారులు, రైతులు సిబ్బందికి సహకరించాలని కోరారు.

డీఎస్పీ అభ్యర్థికే వికలాంగుల మద్దతు

హాలియా : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో ధర్మ సమాజ్ పార్టీ (డీఎస్పీ)అభ్యర్థి బరిగెల దుర్గాప్రసాద్ మహారాజ్‌కు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు వికలాంగుల యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తలారి శంకర్ తెలిపారు. శనివారం హాలియా పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బహుజన వికలాంగులందరూ ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థి సీరియల్ నంబర్ 11పై మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు.

మున్సిపల్ అభివృద్ధిపై సోషల్ ఆడిట్ నిర్వహించాలి

మిర్యాలగూడ టౌన్ : మున్సిపల్ అభివృద్ధి, సుపరిపాలనపై సోషల్ ఆడిట్ (సామాజిక తనిఖీ) నిర్వహించాలని ఆర్టీఐఏ సహాయ, సలహా రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు రుషికేశ్వర్‌రాజు కోరారు. శనివారం స్థానిక సంఘం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటి వరకు మున్సిపాలిటీకి ఏఏ నిధులు వచ్చాయో, ఎంత ఖర్చు చేశారో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో చిలుమల కొండలు ఉప్పుతల మహేష్, మంద శేఖర్, విజయ్, అజయ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులున్నారు.

రామాలయంలో మాజీ ఎమ్మెల్యే పూజలు

మిర్యాలగూడ : మండలంలోని కొత్తపేట గ్రామంలో కోదండ రామాలయం మొదటి వార్షికోత్సవం సందర్భంగా శనివారం మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, నాయకులు చిట్టిబాబునాయక్, లక్ష్మీదేవమ్మసాయన్న, దేవేందర్‌రెడ్డి, రాధాశ్రీను, సుదర్శన్, వెంకటేశ్వరుల, అనురాధా, ఎల్లయ్య, మల్లారెడ్డి, సమ్మిడి భిక్షం, ఎల్లయ్య, రమేష్ పాల్గొన్నారు.

నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపొద్దు

కొండమల్లేపల్లి : నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే చట్టరీత్యా చర్యలు ఉంటాయని ఎస్ఐ రామ్మూర్తి హెచ్చరించారు. శనివారం మండల కేంద్రంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి నెంబర్ ప్లేట్ లేని 18 వాహనాలపై కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు వాహన ధ్రువీకరణ పత్రాలతో వాహనాలు నడపాలని, పోలీసు నిబంధనలను పాటించాలని కోరారు.

యువజన విభాగం చీఫ్ అడ్వైజర్‌గా శివశంకర్



మిర్యాలగూడ : తెలంగాణ రాష్ట్ర చేనేత ఐక్య వేదిక యువజన విభాగం చీఫ్ అడ్వైజర్‌గా మిర్యాలగూడ పట్టణానికి చెందిన డాక్టర్ పోశం శివశంకర్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం పునర్ వ్యవస్థీకరణలో భాగంగా రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీరమోహన్ చీఫ్ అడ్వైజర్‌గా తనను నియమించినట్లు తెలిపారు. తన నియామకానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

భక్తిభావాన్ని పెంపొందించుకోవాలి

వేములపల్లి : ప్రతి ఒక్కరూ భక్తిభావాన్ని కలిగి ఉండాలని ఎంపీటీసీ సంధ్యాల శ్రీరాంరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని రావులపెంట గ్రామంలో ఆంజనేయస్వామి దేవాలయానికి రెండు మైక్ సెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి తాను ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు. అదేవిధంగా గ్రామంలో ఆపదలో ఉన్న పేదవారిని ఆదుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు చంద్రయ్య, కత్తుల సైదులు, శీలం సతీష్, వినయ్ పాల్గొన్నారు.

అద్దె షాపులు అప్పజెప్పేదెన్నడో..!

- డిండిలో 22 మడిగెల నిర్మాణం
- ఏడాది దాటినా టెండర్‌దారులకు కేటాయించని అధికారులు
- ఆందోళనలో చిరు వ్యాపారస్తులు
- విద్యుత్ సమస్యనే కారణమంటున్న అధికారులు



డిండిలో నిర్మించిన మార్కెట్ యార్డు షాపులు

డిండి: మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణలో హైదరాబాద్ నుంచి శ్రీశైలం జాతీయ రహదారికి అద్దె షాపులను నిర్మించారు. ఇందులో భాగంగా జిల్లా ఉన్నతాధికారులాదేశాల మేరకు దేవరకొండ వ్యవసాయ మార్కెట్ యార్డు ఆధ్వర్యంలో గతేడాది ఫిబ్రవరి 15న స్థానిక మార్కెట్ యార్డులో ప్రజా ప్రతినిధుల సమక్షంలో సంబంధితాధికారులు 22షాపులను అద్దెపై అప్పజెప్పేందుకుగాను బహిరంగ వేలం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి షాపు నంబర్ మీద రూ.50 వేలు డీడీ తీసీ వేలం పాటలో అధికంగా పాట పాడిన 22 మంది టెండర్ దారులకు షాపులను కేటాయిస్తున్నట్లు సంబంధితాధికారులు రశీద్ అందజేశారు.

ఎన్నాళ్లీ నిరీక్షణ..

డిండి పట్టంలోని మార్కెట్ యార్డు వద్ద నూతనంగా నిర్మించిన అద్దె షాపులలో వ్యాపారం చేయడం కోసం బహిరంగ వేలం పాటలో పాల్గొని షాపులను దక్కించుకున్నప్పటికీ వాటిని ఇప్పటి వరకు అప్పజెప్పకపోవడంతో చిరువ్యాపారస్తులకు 15నెలలుగా నిరీక్షణ తప్పడం లేదు. అద్దె షాపులను తమకు త్వరగా కేటాయించాలని ప్రజాప్రతినిధులు, సంబంధితాధికారుల చుట్టూ తిరిగినా ఫలితం లేకుండా పోయిందని టెండర్‌దారులు వాపోతున్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటులో జాప్యం

వ్యవసాయ మార్కెట్‌లో ఏర్పాటు చేసిన షాపులకు సంబంధించి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకాకపోవడంతోనే టెండర్‌దారులకు షాపులను అప్పజెప్పడం ఆలస్యమవుతుందని సంబంధితాధికారులు పేర్కొంటున్నారు. ట్రాన్స్‌ఫార్మర్, మీటర్ల ఏర్పాటుకు రూ.11 లక్షల 85 వేలు ప్రభుత్వం నుంచి మంజూరైనప్పటికీ దేవరకొండ వ్యవసాయ మార్కెట్ అకౌంట్లో జమ కాలేదని తెలిసింది. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి షాపులను తమకు త్వరలోనే అప్పజెప్పే విధంగా చూడాలని చిరువ్యాపారస్తులు కోరుతున్నారు.

అప్పు చేసి డీడీలు కట్టాం



మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ షాపు అద్దెకు తీసుకునేందుకుగాను అడ్వాన్స్‌గా రూ.50 వేలు అప్పు చేసి డీడీ రూపంలో సంబందితాధికారులకు చెల్లించాను. 15 నెలలు కావస్తున్నా షాపును అప్పజెప్పక పోవడంతో వ్యాపారం కొనసాగక తెచ్చిన అప్పు తీర్చే మార్గం లేక ఇబ్బందులకు గురవుతున్నాం.

– మూడావత్ జ్యోతి, టైలర్

త్వరలో అప్పజెప్పాలి



స్థానిక మార్కెట్ యార్డులో నిర్మించిన బహిరంగ వేలం ద్వారా కేటాయించిన అద్దె షాపులను తమకు త్వరలోనే అప్పజెప్పాలి. ఈ విషయంపై పలు మార్లు సంబందితాధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించాలి.

– కొంపల్లి వేణుగోపాల్, చిరు వ్యాపారి డిండి

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం

డిండి పట్టణంలో ఏర్పాటు చేసిన 22 షాపులకు సంబంధించి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్, విద్యుత్ మీటర్ల ఏర్పాటు ఆలస్యమైందన్న విషయాన్ని ఇప్పటికే సంబంధిత జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. వీటి ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి రూ.11.85 లక్షలు మంజూరు అయ్యాయి. టెండర్ దారులెవరూ ఆందోళన చెందొద్దని, త్వరలోనే షాపులను అప్పజెప్తాం.

– రామ్‌నాథ్‌రావు, సెక్రటరీ, వ్యవసాయ మార్కెట్, దేవరకొండ

సొంత ఖర్చుతో ఫీడర్ చానల్ పూడికతీత



పూడికతీత పనులు ప్రారంభిస్తున్న పాండురంగారెడ్డి

గుర్రంపోడు : మండలంలోని పోచంపల్లి గ్రామంలోని శిలేటి వాగు నుంచి మాధవవరం చెరువు ఫీడర్‌చానల్‌లో సొంత ఖర్చుతో చేపట్టిన పూడికతీత, కంపచెట్ల తొలగింపు పనులను శనివారం బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డి ప్రారంభించారు‌న రైతులకు వానాకాలం పంటల సాగుకు అనువుగా ఉండటంతో పాటు మత్స్యకారులు చేపలు పెంచుకోవడాలని వీలుగా పూడికతీయించి చెరువును బాగు చేయిస్తున్నారు. ఈ సందర్భంగా బుసిరెడ్డి పాండురంగారెడ్డిని గ్రామ పెద్దతు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ వైస్ ఎంపీపీ దిలీప్‌రెడ్డి, పూల సత్యనారాయణ, పృథ్వీరాజ్‌రెడ్డి, బుర్రి రాంరెడ్డి, కుర్మారెడ్డి, సోమరాములు, రాములు, సత్తిరెడ్డి, బైరు సైదులు, శివానందరెడ్డి పాల్గొన్నారు.

పలువురికి ఆర్థికసాయం

రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ పిట్టలగూడెం గ్రామానికి చెందిన కట్టా రమేష్ ముదిరాజ్‌ను బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డి పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. అదే గ్రామానికి చెందిన మర్ల రమేష్ యాదవ్‌ను, నడికూడ గ్రామంలో ఇటీవల అప్పుల బాధతో ఆత్మహత్యకు పాల్పడ్డ మారేపల్లి శంకర్ కుటుంభ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందించారు.

బిల్ కలెక్టర్ల సమస్యలు పరిష్కరించాలని వినతి

కొండమల్లేపల్లి : విద్యుత్ శాఖలో పని చేస్తున్న బిల్ కలెక్టర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం ఎలక్ట్రిసిటి బోర్డ్ డీఈకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య మాట్లాడుతూ ఎలక్ట్రిసిటీ బోర్డ్‌లో 25ఏళ్లుగా బిల్ కలెక్టర్లు పనిచేస్తూ చాలిచాలని వేతనాలతో కుటుంబాలు గడవక ఇబ్బందులు పడుతున్నాయని తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో సీఐటియూ నాయకులు బిజిలి లింగయ్య, బిల్ కలెక్టర్ల సంఘం నాయకులు టి.లక్ష్మయ్య. ఎం.పర్వత రెడ్డి, బి. వెంకటమ్మ, కలీం బాబా, ఎస్.నాగేష్, జై.జగన్, ఎస్.ప్రవీణ్, వెంకటయ్య ఉన్నారు.

నేడు సినీ స్వరాభిషేకం

మిర్యాలగూడ టౌన్ : ఎన్టీఆర్ జయంతి సందర్భంగా మిర్యాలగూడ కళావేదిక ఆధ్వర్యంలో సోమవారం సినీ స్వరాభిషేకం కార్యక్రమాన్ని పట్టణంలోని ఎస్‌పీఆర్ డీజీ పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు జకినాలపల్లి శ్రీనివాసాచారి, కందుకూరి సుదర్శన్, ఏలే సత్యనారాయణ, ఎం.సత్యనారాయణలు తెలిపారు. ఈ స్వరాభిషేకం సాయంత్రం 5గంటల నుంచి రాత్రి 10గంటల వరకు నిర్వహిస్తారని, ఎన్టీఆర్ నటించిన సినిమా పాటలను ఆలపిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ ఆహ్వానితులేనని, కళాకారులు, కవులు, మేధావులు, విద్యావంతులు, కళాభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు



హాలియా : ఎరువుల షాపులో తనిఖీ చేస్తున్న ఇన్‌చార్జ్ ఏడీఏ సందీప్‌కుమార్

హాలియా : డీలర్లు, ఇతరులు కానీ ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని ఇన్‌చార్జ్ ఏడీఏ సందీప్‌కుమార్ తెలిపారు. శనివారం అనుముల మండలంలోని పులిమామిడి గ్రామంలో విజయ గణపతి, రామడుగు గ్రామంలో శ్రీనివాస, హాలియా పట్టణంలోని న్యూ గాయత్రి ఫర్టిలైజర్స్, ఫెస్టీసైడ్స్ సీడ్స్ షాపులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు రశీదు తీసుకొని, పంటకాలం పూర్తయ్యే వరకు భద్రపర్చుకోవాలని తెలిపారు. అలాగే లైసెన్స్ కలిగిన డీలర్ల వద్దే కొనుగోలు చేయాలి తప్ప గ్రామాలకు వచ్చే వారి విడి విత్తనాలు తీసుకోవద్దని సూచించారు. అయన వెంట హాలియా వ్యవసాయాధికారి సరిత, ఏఈఓలు పాల్గొన్నారు.

ఎమ్మార్పీకే విత్తనాలు విక్రయించాలి

గుర్రంపోడు : మండలంలో పత్తి విత్తన డీలర్లు విత్తనాలను ఎమ్మార్పీకే విక్రయించాలని మండల వ్యవసాయాధికారి కంచర్ల మాధవరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంతోపాటు కొప్పోలు గ్రామంలోని ఎరువుల దుకాణాలను ఆయన తనిఖీ చేసిన సందర్భంగా డీలర్లకు పలు సూచనలు ఇచ్చారు. త్వరలో రైతులకు విత్తనాల కొనుగోలుపై విస్తరణాధికారుల ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు.

లైసెన్స్ డీలర్ల వద్దనే విత్తనాలు కొనాలి

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : లైసెన్స్ డీలర్ల వద్దనే రైతులు పత్తి విత్తనాలను కొనుగోలు చేయాలని ఏఈఓ జ్యోతి అన్నారు. శనివారం మండలంలోని నెల్లికల్లు క్లస్టర్ పరిధిలోని నెల్లికల్లు, ఎర్రచెరువుతండాల్లో పత్తి విత్తనాల కొనుగోళ్లపై రైతులకు ఆమె అవగాహన కల్పించారు. ప్యాకింగ్ లేకుండా లూజు విత్తనాలు, గడువు ముగిసిన విత్తనాలను కొనుగోలు చేయవద్దని ఆమె సూచించారు. విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు దానికి సంబంధించిన బిల్లను తప్పని సరిగ్గా తీసుకోవాలన్నారు.

రైతులకు అందుబాటులో సబ్సిడీ విత్తనాలు

మిర్యాలగూడ : సబ్సిడీ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏఈఓ స్వప్న కోరారు. శనివారం మిర్యాలగూడ మండలంలోని ఈదులగూడ, రాంనగర్‌బంధంలో రైతులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. నకిలి విత్తనాలను కొనకుండా ట్యాగ్ ఉన్న బ్యాగ్‌లను ఎంచుకొని మంచి విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. వ్యవసాయ కార్యాలయాల్లో బీపీటీ, ఆర్ఎస్ఆర్, 1010 రకం సబ్సిడి వరి విత్తనాలు, జీలుగు, జనపనార సబ్సిడీ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరెడ్డి నర్సిరెడ్డి, చల్లా నాగమ్మవెంకన్న, బండి యాదగిరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే పట్టభద్రుల సమస్యలు పరిష్కారం

- దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్



దేవరకొండ : సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలునాయక్



మిర్యాలగూడ టౌన్ : పట్టభద్రులను కలిసి ఓటు అడుగుతున్న కౌన్సిలర్లు

దేవరకొండ : కాంగ్రెస్ పార్టీతోనే పట్టభద్రుల సమస్యలు పరిష్కారమవుతాయని దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. శనివారం స్థానిక ఏర్పాటు చేసిన దేవరకొండ నియోజకవర్గ ప్రైవేట్ ఉద్యోగుల పట్టభద్రుల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. గతంలో జరిగిన పట్టభద్రుల ఎన్నికల్లో సైతం తీన్మార్ మల్లన్న ఒంటరిగా పోటీ చేసి లక్షా అరవై వేల పైచిలుకు ఓట్లు సాధించినట్లు ఆయన గుర్తు చేశారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహ్మారెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఎండీ యూనూస్, పున్న వెంకటేష్, కొర్ర రాంసింగ్, రుక్మారెడ్డి, పాపా నాయక్, వలమల్ల ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం మద్దతు మల్లన్నకే..

మిర్యాలగూడ అర్బన్ : పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నకే సీపీఎం మద్దతు అని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్ అన్నారు. శనివారం ఆ పార్టీ కార్యాలంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టభద్రుల సమస్యల పరిష్కారం కోసం ప్రశ్నించే గొంతుకగా తీన్మార్ మల్లన్న నిలుస్తారని చెప్పారు.

మిర్యాలగూడ టౌన్ : ఈనెల 27వ తేదిన జరగనున్న పట్టభద్రుల కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలపించాలని కోరుతూ జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, కౌన్సిలర్లు బండి యాదగిరిరెడ్డి, చల్లా నాగమ్మలు శనివారం ఓటును అభ్యర్థించారు. అలాగే పట్టభద్రుల కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మున్నూరు కాపులు మద్దతుగా నిలిచి గెలిపించాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య, జిల్లా అధ్యక్షులు వాసుదేవుల వెంకటనర్సయ్య పిలుపునిచ్చారు.

టీజేఎస్ ప్రచారం

కొండమల్లేపల్లి : పట్టభద్రుల ఎమ్మెల్సీగా తీన్మార్ మల్లన్నను గెలిపించాలని కోరుతూ తెలంగాణ జన సమితి దేవరకొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కర్నెకంటి కిరణ్ కోరారు. ఈ మేరకు శనివారం ఆయన మాట్లాడుతూ పట్టభద్రులు తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో..

మిర్యాలగూడ : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి పట్టభద్రులు గెలిపించాలని ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు హరిప్రసాద్, జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ ఆరిఫ్ కోరారు. శనివారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ నాయకులు పాల్గొన్నారు.

ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో..

హాలియా : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలని సాగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు కోరారు. శనివారం హాలియా పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జానయ్య, శ్రీనివాస్, సైదులు, రవికుమార్, సీనియర్ విజయ్, నరసింహ, రవి, రంజిత్, శ్రీనివాస్, వీరయ్య, కొండలు, అంజి, సింగారపు నాగేష్, సైదులు, మారయ్య, శేఖర్, విగ్నేష్, రవి, జానయ్య, రాంబాబు, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

పెద్దవూర: ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మండలంలోని కోమటికుంటతండాకు చెందిన రమావత్ నాన్కు కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ శనివారం పరామర్శించారు. అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జటావత్ రవినాయక్, నాయకులు మెండె సైదులు, రమావత్ కిషన్ నాయక్, పాదిల శ్రీను, నక్క ముత్యాలు, శిధర్ రెడ్డి, శ్రీకర్‌నాయక్, రాకేష్, గోపి, మోహన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్సీ..

తిరుమలగిరి(నాగార్జునసాగర్): మండలంలోని యల్లాపురం తండాకు చెందిన మాజీ ఎంపీటీసీ కొర్ర దేవు నాయక్ మామ రమావత్ దీప్లా నాయక్ అనార్యోగంతో శనివారం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి వారి నివాసానికి వెళ్లి మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి, సంతాపం వ్యక్తం చేశారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ అల్లి పెద్దిరాజు, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బొల్లేపల్లి రమణరాజు, తాజా మీజీ సర్పంచ్ కొర్ర బిక్షా నాయక్, నాయకులు భీమ్లా నాయక్, లాలు నాయక్, బాలు, తావు, మంజి, సర్మన్, రాజు, శంకర్, పాల్గొన్నారు.

రాకేష్‌రెడ్డిని శాసనమండలికి పంపించాలి



దేవరకొండ : శ్రీడాకారులను ఓటు వేయాలని కోరుతున్న మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్



మిర్యాలగూడ : కొత్తగూడెంలో ప్రచారం చేస్తున్న చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి

దేవరకొండ : పట్టభద్రుల ఎమ్మెల్సీగా బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్‌రెడ్డిని గెలిపించి శాసనమండలికి పంపించాలని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ కోరారు. శనివారం దేవరకొండ పట్టణంలో నిర్వహించిన ప్రచారంలో భాగంగా ఉదయం వాకర్స్, శ్రీడాకారులను కలిసి రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. ఆయన వెంట నీలా రవికుమార్, వేముల రాజు, ఇలియాస్ పటేల్, బొడ్డుపల్లి కృష్ణ, ఉన్నారు.

రాకేష్‌రెడ్డిని గెలిపించాలని ప్రచారం

త్రిపురారం : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేసే వ్యక్తి ఏనుగుల రాకేష్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని మండల బీఆర్ఎస్ నాయకులు గ్రాడ్యూయేట్ ఓటర్ల వద్దకు వెళ్లి శనివారం ఓటర్లను విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో త్రిపురారం మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మైనార్టీ మండల అధ్యక్షుడు షేక్ దస్తగిరి, రైతుబంధు జిల్లా మాజీ సభ్యులు అనుముల శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి, యాదయ్య, మీరా వలి పాల్గొన్నారు.

మిర్యాలగూడ : నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డి గెలుపుకై శనివారం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు విస్తృత ప్రచారం చేపట్టారు. పట్టణంలోని గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులను, పట్టణంలోని చైతన్యనగర్ కాలనీలో చౌదరి ఫంక్షన్‌హాల్‌లో యోగా చేస్తున్న మహిళలను రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మహ్మద్ ఇంతియాజ్‌అలీ, బీఆర్ఎస్ నియోజకవర్గ యువ నాయకుడు నల్లమోతు సిద్ధార్థలు కలిసి ఓట్లను అభ్యర్థించారు. కొత్తగూడెం గ్రామంలో రైతుబంధు సమితి జిల్లా మాజీ చైర్మన్ చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి పట్టభద్రులను కలిసి ఓట్లను అభ్యర్థించారు. నాగార్జునచారి, ఇలియాస్‌ఖాన్, స్వర్ణలతవజ్రం, సైదులుయాదవ్ ఉన్నారు.

ముగిసిన వేంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు



పూజలో పాల్గొన్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి

త్రిపురారం : మండలంలోని బొర్రాయిపాలెంలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఐదు రోజులుగా నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలు శనివారం ముగిసాయి. ఆలయ ప్రధాన అర్చకులు సంజయ్ త్రిపాఠి, యాజ్ఞికులు ఫణికుమారాచార్యుల ఆధ్వర్యంలో చివరి రోజు ఉదయం మహపూర్ణాహుతి, నవకళశాభిషేకం, చక్రస్నానం, శ్రీపుష్పయాగం తధితర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ బిట్టు వసంత రవి కుమార్ ఆహ్వానం మేరకు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి స్వామివారిని దర్శించుకున్నారు. అర్చకులు ఎమ్మెల్సీ కోటిరెడ్డిని పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, ఆలయ పాలకవర్గ సభ్యులు ఉన్నారు.

శేషు సంస్మరణ సభ కరపత్రం ఆవిష్కరణ



కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని యూటీఎఫ్ భవనంలో సోమవారం నిర్వహించనున్న ఉపాధ్యాయుడు శేషు సంస్మరణ సభ ప్రచార కరపత్రాన్ని శనివారం శేషు మిత్ర మండలి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సంస్మరణ సభ సందర్భంగా 'పెరుగుతున్న పాసిజం.. ప్రమాదం' అనే అంశంపై సెమినార్ నిర్వహిస్తున్నట్లు మిత్రమండలి సభ్యులు పేర్కొన్నారు. , ఈ అంశంపై సమగ్ర విశ్లేషణ అందించేందుకు వీక్షణ సంపాదకులు ఎన్. వేణుగోపాల్‌లతో పాటు పలువురు మేధావులు, ప్రజా సంఘాలు, విద్యావంతులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్య, బిక్షమయ్య, మౌజం హుస్సేన్, డాక్టర్ జాడీ రాజు, హరికృష్ణ, నారాయణరెడ్డి, గులాం అహ్మద్, నాయుడు, సుదర్శన్, హఫీజ్ తదితరులున్నారు.

బీజేపీ అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం



పెద్దవూర : ప్రభుత్వ కార్యాలయంలో ప్రచారం చేస్తున్న నివేదితారెడ్డి



దేవరకొండ : బీజేపీ అభ్యర్థికి ఓటు వేయాలని కోరుతున్న నాయకులు

పెద్దవూర : నీతికి, నిజాయితీకి మారుపేరుగా నిలిచిన బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆ పార్టీ సాగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కంకణాల నివేదితారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలో పనిచేసే ఉద్యోగులను కలిసి ఎమ్మెల్సీ ఓటు అడిగి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి పద్మ, మండల అధ్యక్షుడు ఏరుకొండ నర్సింహ, కిసాన్ మోర్చా అధ్యక్షుడు జూలకంటి మట్టారెడ్డి, జగన్, శ్రీను, పెద్దులు తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ శనివారం దేవరకొండ పట్టణంలో ఆ పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో నాయకులు వెంకటేష్ యాదవ్, సుధాకర్ భాస్కర్, సహదేవ్, శంకర్, ఉన్నారు

మిర్యాలగూడ టౌన్ : పట్టభద్రుల ఎమ్మెల్సీగా బీజేపీ అభ్యర్థి ప్రేమేందర్‌రెడ్డిని భారీ మోజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కనపర్తి సత్యప్రసాద్ పట్టభద్రులను కోరారు. శనివారం మిర్యాలగూడ మండలం జంకుతండాలో పట్టభద్రులను స్వయంగా కలిసి ఓటును అభ్యర్థించారు. నరేష్, విజయ్‌నాయక్, కిషన్‌నాయక్, పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

త్రిపురారం : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన రెండు పోలింగ్ కేంద్రాలను శనివారం త్రిపురారం తహసీల్దార్ గాజుల ప్రమీలా పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న 1967 ఓటర్లకు రెండు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని, ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సైదులు, త్రిపురారం ఇన్‌చార్జ్ ఎంపీఓ కొడిరెక్క రాజేందర్ రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



పోలింగ్ కేంద్రంలో వసతులను పరిశీలిస్తున్న తహసీల్దార్ ప్రమీలా

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో ఆనాటి గురువులతో పూర్వవిద్యార్థులు

హాలియా : పట్టణంలోని నిర్మల ఉన్నత పాఠశాలలో 2001–02లో పదోతరగతి చదవిన పూర్వ విద్యార్థులు శనివారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మల ఉన్నత పాఠశాలకు చెందిన పూర్వ గురువులు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థానంలో గౌరవాన్ని పొందినప్పుడే ఉపాధ్యాయులకు గుర్తింపు లభిస్తుందన్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు తమ గురువులు మేరి రాణి సిస్టర్, వీవీఎస్‌రెడ్డి, రాములు, రాజయ్య, కమ్రుద్దీన్, విజయ జ్యోతి, వెంకట్‌రెడ్డి, సత్యనారాయణ, డోమినిక్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కుంటిగొర్ల సంపత్, బండి మల్లేష్, దుర్గాప్రసాద్, జానారెడ్డి, మనోహర్, శ్రీనివాస్‌రెడ్డి, శంకర్, వెంకటేశ్వర్లు, వీరబ్రహ్మం, సంధ్య, జ్యోతి, సుధారాణి, ప్రసన్న, లలిత తదితరులు ఉన్నారు.